10వ పాఠం ఆగష్టు 28-సెప్టెంబరు 3

# సబ్బాతు విశ్రాంతి

**సబ్బాతు మధ్యాహ్నము :** **ఆగష్టు 28**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 1:26, 27; 2పేతురు 2:19; నిర్గమ 19:6; యోహాను 5:7-16; నిర్గమ 31:13, 16,17.**

**కంఠతవచనం : "నా నియామక కాలములు ఇవి. ఆరు దినములు పని చేయవలెను. వారము వారము ఏడవదినము విశ్రాంతి దినము. అది పరిశుద్ధ సంఘపు దినము. అందులో మీరు ఏ పనియైనను చేయకూడదు. మీ సమస్త నివాసములయందు అది యెహోవా నియమించిన విశ్రాంతిదినము" లేవీయ 23:3.**

మనమిప్పుడు ఏడవ దిన సబ్బాతును ఎందుకు గైకొనవసరములేదో క్రైస్తవులు అనేక కారణాలు చెబుతున్నారు. యేసు సబ్బాతును ఆదివారమునకు మార్చివేసెను అని కొందరు చెబుతున్నారు. లేక యేసే దానిని తొలగించాడు లేక పౌలు తొలగించాడని చెబుతున్నారు. క్రైస్తవ సంఘ నాయకులు నూతన నిబంధన కాలములో ఏడవదిన సబ్బాతుకు బదులు ఆదివారముతో మార్చి వేసారని కొందరు చెబుతారు. ఆదివారమున యేసు తిరిగి సజీవుడగా లేచి వచ్చాడు. సబ్బాతును ఆచరించకపోవుటకు చూపించే కొత్త కారణాలు చాలా రహస్యముగా ఉంటాయి. ఈ కారణాలన్నీ ప్రమాదకరమైనవని చెప్పుట కష్టముతో కూడినదై యుంటుంది. ఈ కారణాలు నిజముగా చెడ్డవేమీ కాదు. అయితే ప్రజలు వారి అబద్ధములను నిరూపించుటకు ఈ కారణాలను అన్యాయముగా వాడుకుంటున్నారు. యేసే మన సబ్బాతు విశ్రాంతి కావున ఏడవ దినమున గాని లేక మరే ఇతర దినమున మనము విశ్రాంతిని గైకొనవసరము లేదని కొందరు దీనిని ఉదాహరణగా చూపిస్తున్నారు.

అయితే ఇపుడు ఎక్కువమంది క్రైస్తవులు ఒక దినమునైనను విశ్రాంతిని ఆచరించాలని ఆసక్తిని కనుపర్చుచున్నారు. ఆదివారమే నిజమైన విశ్రాంతిదినమని వారు చెప్పుచున్నారు. లేక ఎవరు ఏ రోజున విశ్రాంతి దినముగా గైకొంటారో దేవుడు నిజముగా లక్ష్య పెట్టడు అనే వారు కొందరున్నారు. ఇవన్నియు కూడా అబద్ధపు ఆలోచనలని బైబిలు బోధిస్తుందని మనకు తెలుసు. సెవెంతుడె ఎడ్వంటిస్టు సభ్యులముగా మన అవగాహన ప్రకారము పదియాజ్ఞలు శాశ్వత కాలము నిలిచియుండునని నమ్ముచున్నాము. అయితే ఒక రోజు విశ్రాంతి దినమును గైకొనడం చాలా ప్రాముఖ్యమని కొందరు ఈ మధ్య కాలములో మొదలు పెట్టారు.

సబ్బాతు ఆజ్ఞలో దేవుడిచ్చిన విశ్రాంతిని గూర్చి ఈ వారము అధ్యయనం చేయబోవుచున్నాము. మన జీవితాలకు ఈ విశ్రాంతి ఎందుకంత ప్రాముఖ్యమో నేర్చుకొనబోవుచున్నాము.

**ఆదివారం** **ఆగష్టు 29**

## సబ్బాతును జ్ఞాపకముంచుకొనుము (ఆది 1:26,27)

పది ఆజ్ఞలలో నాల్గవ ఆజ్ఞ ఒక్కటే "జ్ఞాపకముంచుకొనుము" అనే క్రియా పదముతో ప్రారంభించబడినది. దొంగిలించకుండా ఉండుటకు జ్ఞాపకముంచుకోండి లేక నరహత్య చేయకుండా ఉండుటకు జ్ఞాపకముంచుకోండి అని నాల్గవ ఆజ్ఞ చెప్పుట లేదు. సబ్బాతు దినమును జ్ఞాపకముంచుకోండి అని నాల్గవ ఆజ్ఞ మనకు చెప్పుచున్నది.

"జ్ఞాపకముంచుకోండి" అనే మాట చరిత్రను గూర్చి మరియు గత కాలములో జరిగిన సంఘటలను గురించి ఆలోచించాలనే భావమును ఇస్తుంది. అనగా మనము "జ్ఞాపకముంచుకొనుచున్నాము" అంటే గడచిన కాలముతో సంబంధము కలిగియున్నామనే భావమును ఇస్తుంది. ఆరు దినములలో దేవుడు భూమ్యాకాశములు సృజించెనని సృష్టి కార్యమునకు మనలను తీసుకొని వెళ్ళుటకు 4వ ఆజ్ఞ మనకు సహాయము చేస్తుంది. అటు తరువాత ఏడవ దినమున విశ్రమించెను.

**ఆది 1:26,27 మరియు ఆది 9:6 చదువుడి. మనము ఎందుకు ప్రత్యేకమైన వారమని ఈ వాక్యాలు ఏమని బోధించుచున్నవి? దేవుడు సృష్టించిన ఇతర విషయాలతో పోల్చి చూచినపుడు మానవులు ఏవిధముగా విభిన్నమైన వారు? మనము ఎందుకంత భిన్నంగా ఉన్నామో అర్థము చేసుకొనుట ఎందుకంత ప్రాముఖ్యము?**

దేవుడు సర్వసృష్టిని చేసాడని మనము జ్ఞాపకముంచుకున్నట్లయితే దేవుడు మనలను కూడా సృష్టించాడని జ్ఞాపకము చేసుకుంటున్నాము. మనము కోతుల నుండి రాలేదు. మానవుడు దేవునివలె ఉన్న 'నకలు'యై యున్నాడు. మనము ఆయన స్వరూపమందు నిర్మింపబడితిమి. అందువలన ఈ భూమి మీదున్న జంతువులన్నిటిలో మానవులుగా మనము చాలా విభిన్నవారమైయున్నాము.

**ఆరు దినాలలో దేవుడు భూమ్యాకాశములను, వాటిలో ఉన్న సమస్తమును సృజించెను అనే ఈ సృష్టి వృత్తాంతము ఏవిధముగా ప్రకృతితో సంబంధము కలిగియున్నామని జ్ఞాపకముంచుకొనుటకు సహాయపడును? (ఆది 2:15,19)**

దేవుడు భూమిని సృజించెనని జ్ఞాపకము చేసుకొనుట ద్వారా ఆ భూమిని సంరక్షించే బాధ్యత మనకివ్వబడెను అని కూడా మనము జ్ఞాపకముంచుకొనుచున్నామని దాని అర్థమైయుంది. దేవుడు సృజించిన యావత్ సృష్టిపై మనలను కార్య నిర్వాహకులుగా భూమిని సంరక్షించే విషయములో దేవునికి మనము ఘనతను తీసుకొని రావలసి యున్నాము.

పాపము సమస్తమును తారుమారు చేసింది. అంతే భూమి దేవునికి చెందింది. అందుచేత భూమిని గాని, ఇతర మనుష్యులను గాని మనము గాయపర్చకూడదు. తరచుగా అనేకులు అట్లే ప్రవర్తిస్తున్నారు. అయితే అటువంటి ప్రవర్తన దేవుని ప్రణాళికకు మరియు ఈ భూమికి వ్యతిరేకమైయుంది.

మనలను ఎవరు సృజించారో అనే విషయాన్ని సబ్బాతు మనకు గుర్తు చేస్తుంది. ఈ గ్రహమును చాలా జాగ్రత్తగా కాపాడాలని ఏ విధంగా సబ్బాతు సహాయపడుతుంది?

**సోమవారం** **ఆగస్టు 30**

## మనకు ఇవ్వబడిన స్వాతంత్ర్యమును గూర్చి కొనియాడుట (2పేతురు 2:19)

మోషే పది ఆజ్ఞలను రెండుసార్లు వ్రాసాడు. మొదటిది నిర్గమకాండములోను తరువాత ద్వితియోపదేశ కాండములో ఉన్నవి. నిర్గములో పేర్కొనబడిన సబ్బాతు ఆజ్ఞ దేవుడు భూమిని సృజించిన సమయమును గూర్చి తెలుసుకొనుటకు సహాయపడుతుంది. ద్వితియోపలో వ్రాసిన 10 ఆజ్ఞలు ఇశ్రాయేలీయులు అరణ్యములో గడిపిన 40 సంవత్సరాలను గురించి మాట్లాడుతూ వారికి మరొకసారి పది ఆజ్ఞలను ఇచ్చాడు. ఈసారి ఇశ్రాయేలీయులు వేరొక కారణమును బట్టి వారు సబ్బాతును జ్ఞాపకముంచుకొనవలెనని మోషే చెప్పెను. ఇశ్రాయేలీయులను దేవుడు ఐగుప్తు దాస్యము నుండి విడుదల చేసాడు కాబట్టి ఆ కారణముచేత సబ్బాతును జ్ఞాపకముంచుకొనవలసియుందని చెప్పెను (ద్వితి 5:12-15).

**నేడు మనము ఐగుప్తు దేశములో బానిసలముగా లేము. అయితే ఏ దాస్యమునుండి మనలను విడిపించెనో ఎట్లు తెలుసుకొనగలము? (ఆది 4:7; హెబ్రీ 12:1 మరియు 2పేతురు 2:19).**

పాపమునకు బానిసలుగా చేసే ప్రతి విషయము నుండి మనకు స్వేచ్ఛ దొరికినందుకు సబ్బాతు వేడుక చేసుకోవాలి. అనగా సబ్బాతు ఆరాధనలో పాపము నుండి దేవుడు విడుదల అనుగ్రహించెను అని గుర్తు చేసుకోవాలి. ఉచితముగానే ఆ స్వేచ్ఛను దేవుడు అనుగ్రహిస్తున్నాడు. మనంతట మనము పాపము నుండి విమోచనమును

సంపాదించుకొనలేమని జ్ఞాపకము చేసుకొనుటకు సబ్బాతు సహాయపడును. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి వెళ్ళుటకు ముందు రాత్రి ఇశ్రాయేలీయుల ఇండ్లలో తొలి పిల్లలకు సంబంధించి చేసిన ఆచారము జ్ఞాపకము చేసుకొనుటకు సబ్బాతు సహాయపడుతుంది. వధింపబడిన గొఱ్ఱెపిల్ల రక్తము వలన తొలుత పుట్టిన పిల్లలు రక్షింపబడిరి. వారు ఐగుప్తును విడిచి వెళ్ళకముందు రాత్రి వారి యొక్క ద్వార బంధపుపై కమ్మికిని రెండు నిలువు కమ్ములకును గొఱ్ఱెపిల్ల రక్తము పూయబడెను (నిర్గమ 12) అదే రీతిగా యేసు రక్తము మన పాపాలను విమోచించును.

**రోమా 6:1-7 చదువుడి. సబ్బాతు మనకు వాగ్దానము చేయుచున్న స్వేఛ్ఛను గూర్చి పౌలు ఏమి మాట్లాడెను?**

ద్వితియో 5:15లో వ్రాయబడిన విధానము చూడుడి. ఈ వాక్యము ప్రకారము దేవుని వలన మాత్రమే వారు రక్షింపబడిరని ఇశ్రాయేలు ప్రజలు జ్ఞాపకముంచుకొనవలెనని మోషే వివరించెను. యేసు వలన మాత్రమే రక్షింపబడుచున్నాము అనే గుణపాఠము ఒకటి క్రైస్తవులకు ఉన్నది.

యేసు మన కొరకు సంపాదించిన శాంతిలో విశ్రమించమని సబ్బాతు ఆజ్ఞ మనకు తెలియచేయుచున్నది. దేవుడు మనలను సృజించాడని గుర్తుంచుకోవడానికి సబ్బాతు సహాయపడుతుంది. అందుచేత ఆయన మనలను నూతన పర్చగలడని నమ్ముదుము.

మంగళవారం ఆగష్టు 31

## మీ పట్టణాలలో జీవిస్తున్న విదేశీయులు (నిర్గమ 19:6)

**నిర్గమ 19:6 చదువుడి. బైబిలు కాలములో ఇశ్రాయేలు ప్రజల యెడల దేవుని యొక్క ప్రణాళికను గురించి ఈ వాక్యము ఏమి చెప్పుచున్నది?**

దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తు నుండి వెలుపలకు తీసుకొని వచ్చాడు. దేవుడు తన స్వకీయ జనముగా ఇశ్రాయేలీయును ఎన్నిక చేసుకొనెను. భూమి మీద యేసును గూర్చిన శుభవార్తను ఇశ్రాయేలీయుల ద్వారా ప్రచురము చేయు నిమిత్తము దేవుడు ప్రణాళికను సిద్దము చేసి వారి యెడల ప్రత్యేక శ్రద్దను చూపించాడు. వారిని అనేక ఇబ్బందులనుండి కాపాడి అనేక వరములను అనుగ్రహించెను. బైబిలు సత్యమును లోక ప్రజలందరితో పంచుకొనే బాధ్యతను ఇశ్రాయేలుకు దేవుడు అప్పగించెను.

**నిర్గమ 23:12 చదువుడి. ఈ వాక్యములో జరుగుచున్నదేమిటి? దేవుడు ఎన్నిక చేసుకొనని పరదేశీయుల విషయమై ఈ వాక్యమేమి బోధిస్తుంది?**

సబ్బాతు సర్వ జనుల కొరకు చేయబడినది. అనేకమంది ప్రజలు ఈ ప్రాముఖ్యమైన బైబిలు సత్యమును విడిచి పెట్టేసారు. సబ్బాతు యూదుల కొరకే నియమింపబడినదని చాలా మంది భావిస్తారు. ఆదికాండము 1,2 చదివినచో ఆ భావము తప్పు అని తెలుస్తుంది. సర్వ జనులను దేవుడే సృజించాడు. కాబట్టి భూమి మీదున్న జనులందరికి సబ్బాతు దినము వర్తిస్తుంది మరియు అందరూ దీనిని జ్ఞాపకముంచుకొనాలి.

సబ్బాతు భావమేమిటో ఎల్లపుడు మనము జ్ఞాపకముంచుకొనాలి. ఆ రోజు విశ్రాంతిని గైకొనిన యెడల ఎవరైతే మనలను సృజించి, మన కొరకు మరణించెనో ఆయనకు మనలను సమీపముగా చేర్చుచున్నది. యేసు నొద్దకు మనము చేరినపుడు ఇతర ప్రజలను నూతన నేత్రాలతో చూతుము. మనలనెవరైతే నిర్మించారో ఆ దేవుడే వారిని కూడా నిర్మించాడని చూస్తాము. ప్రజలందరూ ఒకే దేవుని చేత ప్రేమించబడుచున్నారు. నిర్గమ 20:10; ద్వితి 5:14 చదివినచో దాసులు, పరదేశులు జంతువులతో సహా సబ్బాతు విశ్రాంతిని గైకొనవలసియుందని గ్రహింతుము.

మన మధ్య నివసించుచున్న పరదేశులు ఇంకా దేవునితో బాంధవ్యమును ఏర్పాటు చేసుకొనని వారిగానే నిలిచినట్లు కనుగొనగలము. అయితే వారు కూడా సబ్బాతు విశ్రాంతిని అనుభవించాలని దేవుడు కోరుకొనుచున్నాడు. మనుష్యులను చివరికి జంతువులను కూడా గాయపర్చకూడదు. లేక పనికి మాలినట్లు చూడకూడదు. ఇతరుల యెడల మనము గౌరవము, ప్రేమ చూపాలి.

బుధవారం సెప్టెంబరు 1

## సబ్బాతు దినమున ప్రజలకు సేవ చేయుట వలన దేవుని ఘనపరిచినట్లు (యోహాను 5:7-16)

నూతన నిబంధన కాలములో యూదయ మత నాయకులు సబ్బాతును ఆచరించే విషయములో అనేక నియమాలను విధిగా పాటించాలని బోధించారు. వాళ్ళు పెట్టిన

కొన్ని నియమాలు ఏమిటి? సబ్బాతు దినమున నీవు దేనికి ముడి వేయకూడదు లేక ముడి విప్పకూడదు. ఆవిధముగా చేసినట్లయితే అది పనిచేసినట్లవుతుంది. ఎక్కడైనా మంటలు ఏర్పడితే ఆ మంటలను ఆర్పకూడదు. ఒక వస్తువును ఒకచోట నుండి మరొక చోటికి కదపకూడదు.

**యోహాను 5:7-16లో యేసు నేరము చేయుచున్నట్లు యూదయ మత నాయకులు ఏమని నిందించారు?**

ఒక వికలాంగుని యేసు స్వస్థపరచెను. అతడు 38 సం॥ నుండి అనారోగ్యముతో అక్కడ పడియున్నాడు. ఇప్పుడతడు నడువగలుగుచున్నాడు. అయితే అతడు ఏవిధముగా నడవగలుగుచున్నాడో మత నాయకులు పట్టించుకోలేదు. అక్కడ జరిగిన అద్భుత కార్యమును గుర్తించలేదు. నాయకులు మరిదేని విషయములో జాగ్రత్త చూపేవారు? బహిరంగముగా సబ్బాతు దినమున అనారోగ్యముతోనున్న వికలాంగుడు నడవడం చూచి తన పరుపు ఎత్తుకొని నడిచి వెళ్ళుట యూదా మత నాయకులకు ఇష్టములేదు. ఈ అద్భుత కార్యము వారికి ఏ గుణపాఠమును నేర్పించుచున్నదో బయట వారికెన్నడూ అర్థము కాలేదు. నాయకులు కేవలము నియమాలు పాటిస్తే సరిపోవుననుకునేవారు. ఆ నాయకులు చేసిన పొరపాట్లను మనము చేయకుండా జాగ్రత్తపడవలసియున్నాము.

**మనము సబ్బాతును దేవుడు కోరినట్లు ఏవిధముగా ఆచరించాలో ఆ మార్గమును యెషయా 58: 2, 3 ఎట్లు చూపుచున్నది?**

సబ్బాతు దినమున దేవునికి నిరర్థకముగా ఆరాధన చేయకూడదు. అవసరములో ఉన్న ప్రజలకు సాయపడుతూ సేవ చేయాలని దేవుడు కోరుచున్నాడు.

యెషయా ఈ విషయాన్ని చాలా తేటగా యెషయా 58:3, 14లో చూపాడు. “నా విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండ నాకు ప్రతిష్టమైన దినమని నీవు ఊరకుండిన యెడల, విశ్రాంతి దినము మనోహరమైనదనియు యెహోవాకు ప్రతిష్ఠిత దినమనియు, ఘనమైనదనియు అనుకొని దాని ఘనముగా ఆచరించిన యెడల నీ కిష్టమైన పనులు చేయకయు, వ్యాపారము చేయకయు లోక వార్తలు చెప్పుకొనకయు

ఉండిన యెడల నీవు యెహోవాయందు ఆనందించెదవు. దేశము యొక్క ఉన్నత స్థలముల మీదనే నేను నిన్నెక్కించెదను. నీ తండ్రియైన యాకోబు స్వాస్థమును నీయనుభవములో ఉంచెదను. యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే.

నీకిష్టమైనది చేయడం (యెష 58:13) అనేది సబ్బాతును మీరుటతో సమానము. అవసరతలో ఉన్న వారికి సేవ చేసి, ఆహారము లేని వారికి ఆహారమిచ్చి, వస్త్రము లిచ్చుట వంటి సేవా కార్యక్రమములను అన్ని దినములలో కన్నా విశ్రాంతి దినమున మరింత ఎక్కువ చేయాలి.

గురువారం సెప్టెంబరు 2

**మనము దేవునికి చెందిన వారమని చూపించే ఒక గురుతు**

**(నిర్గమ 31:13,16,17)**

రెండవ ప్రపంచ యుద్ధ సమయములో ఏ క్షణములోనైనా జర్మనీ వారు ఇంగ్లండుపై దాడి చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఇంగ్లండు వారు వారి యొక్క ద్వీప గృహమును కాపాడుకొనుటకు సిద్దపడియున్నారు. ఇంగ్లండులో రోడ్లు త్వరితముగా ముందుకు సాగిపోయే విధముగా శత్రువులకు సహాయపడుతున్నాయి. అందుచే ఇంగ్లండు ప్రజలు కొన్ని ప్రధాన స్థలాలలో రహదారులను దిగ్బంధం చేసారు. అదే సమయములో ఇంగ్లండు నాయకులు రైలు మార్గాల మీద మరియు రహదారుల మీద (రోడ్ల మీద) రాకపోకలను సూచించే గుర్తులను తీసి వేసారు. భవనాల మీద ఉన్న గుర్తులను ఒక పద్దతి ప్రకారము తుడి చేసారు. మార్గము వెంబడి ఎటువైపు వెళ్ళాలానే గుర్తు లేనప్పుడు శత్రువుల యొక్క కదలికలు నిలిచిపోవడం లేక నెమ్మదిగా పోవడం జరిగింది.

రైలు మార్గాలు మరియు రోడ్ల మీద గుర్తులు చాలా ప్రాముఖ్యమని మనము ఎక్కడున్నాము మన ప్రయాణము ఎటు వెళ్ళుచున్నది అనే విషయాలలో మనకు తోడ్పడతాయి. జిపిఎస్ అనే సాంకేతిక సమాచారము అందుబాటులో లేనపుడు మనము దేశ పటములను ఉపయోగించి ప్రయాణం చేసేవాళ్ళం. ఈ గురుతులు మన ప్రయాణము

సరియైన మార్గములో ఉందో లేదో తెలియజేస్తాయి.

**సబ్బాతు దేనికైనా గుర్తుగా ఉందా? నిర్గమ 31:13,16,17 చదువుడి. దేవుని ఆజ్ఞలు నిరంతరము అమలులో ఉంటాయని నమ్ముతున్నాము. కాబట్టి నిర్గమ 31:13,16,17 నేడు ఎటువంటి భావమును ఇస్తున్నవి?**

బైబిలు కాలములలో నిర్గమ 31:13,16,17 ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన సూచనలు. అయితే పౌలు మనతో అంటున్నాడు. "మీరు క్రీస్తునకు చెందినవారైతే మీరు కూడా అబ్రహాము యొక్క నిజమైన పిల్లలు లేక సంతానమనబడుదురు. ఆ దినమున అబ్రహాముకు దేవుడు చేసిన వాగ్దానము నేడు నీకు కూడా వర్తిస్తుంది (గల 3:29). అందుచేత ఇశ్రాయేలుకు దేవుడు చేసిన వాగ్దానము నేడు నీకు కూడా వర్తిస్తుంది (గల 3:29) అందుచేత ఇశ్రాయేలుకు దేవుడు ఏ మాటలనైతే చెప్పాడో ఆ మాటలు మనకు కూడా చెందుతాయి. ఆవిధముగా దేవునికిని మరియు నేటి ప్రజలమైన మనకును విశ్రాంతి ఒక గురుతైయున్నది. సబ్బాతు శాశ్వతమైన గుర్తుగా దేవునికిని ఆనాటి ప్రజలకు (నిర్గమ 31:16,17) మధ్య చేసుకొనబడిన నిబంధనయైయుందని నిర్గమ 31 చూపిస్తుంది. అబ్రహామును బట్టి ఆనాడు ఇశ్రాయేలులో చేసుకొనబడిన నిబంధనలు నేడు మనకు కూడా వర్తిస్తాయని దీనిని బట్టి అర్ధమగును. మానవులముగా సబ్బాతును గైకొనుటకు దేవుని ప్రథమ స్థానములో పెట్టుటకు మర్చిపోతుంటాయి. ఆయనను ఆరాధించుటకు జ్ఞాపకముంచుకొనుటకు సహాయపడే విధంగా దేవుడు దానిననుగ్రహించెను.

ప్రతివారము సబ్బాతు వస్తుంది. ఆయన మనలను సృజించెనని సబ్బాతు చూపును. పాపమునుండి విడుదల చేస్తుందని కూడా సబ్బాతు చూపును.

**శుక్రవారం** **సెప్టెంబరు 3**

## అదనపు అధ్యయనము

"వారమంతటిలోను సబ్బాతును గూర్చి ఆలోచించాలి. సిద్ధపడాలి. అప్పుడు దేవుడు సబ్బాతును ఏవిధముగా గైకొనాలని చెప్పాడో ఆ విధముగా చేయుటకు వీలగును" ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి, పుట 353.

"పరలోకములో ప్రతి వారు సబ్బాతును ఆచరించారు. అయితే వారు నిర్జీవమైన

(ప్రాణములేని) స్థితిలో సబ్బాతును ఆచరించరు. దేవుడు మరియు ఆయన దూతలు ఏమి చేయకుండా ఈ దినమున కూర్చొని ఉండరు. సబ్బాతున ఆధ్యాత్మికముగా మేల్కొని యుండాలి. ఎందువలన? ఈ దినమున దేవుని, రక్షకుడైన యేసును కలుసుకోబోతున్నాము. విశ్వాసముతో యేసును చూడవచ్చును. మనలో ప్రతి ఒక్కరిని యేసు దీవించాలని కోరుకొనుచున్నాడు" ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 6, పుట 353.

"ఇతర దినాలకన్నా సబ్బాతుదినమున దేవుని యొక్క సహాయము ఎక్కువ అవసరమైయున్నది. సబ్బాతు నాడు పని నిలిపివేస్తాము. దేవుని గురించి ఆలోచన చేస్తూ, ఆయనను ఆరాధిస్తూ గడుపుదుము. దేవుని పని ఎన్నడూ ఆగిపోదు. అట్లే మేలు చేయుటకు ఎన్నడూ వెనుకాడకూడదు. సబ్బాతు దినమున యేసు స్వస్థతాకార్యక్రమములు చేసెను" –ఎలెన్ జి వైట్, యుగయుగాల అభీష్టము, పుట 207.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నేడు వేర్వేరు దేశాలనుండి అనేకమంది ప్రజలు మన ఈ భూమిని రక్షించుకోవాలని మాట్లాడుకొనుచున్నారు. ప్రకృతికి, జంతువులకు భూమికి మంచి సంరక్షకులుగా ఎట్లుండగలము?
2. ఇతరులకు సహాయపడుట ఎక్కడ నుండి ప్రారంభించాలి? మన సంఘము పట్టణాలు, కుటుంబాలు చుట్టు ప్రక్కలున్న వారికి ఎట్లు సహాయపడగలము? అవసరతలలో ఉన్న వారికి సహాయము చేయుటకు సబ్బాతు ఒక అవకాశమును ఏవిధముగా ఇస్తుంది?
3. దేవుడు ప్రజలందరిని సృజించెనని జ్ఞాపకముంచుకొనాలి. దేవుడు ఇతర ప్రజలను ఏవిధముగా చూస్తున్నాడో మనము కూడా వారిని యేసు చూచినట్లు చూడవలసియున్నది. ఎందువలన?

❖❖❖